## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### - కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి



సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కొత్తకోట, ఆగష్టు 07 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డు ప్రజలను కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రతి ఆదివారం 10గంటల 10 నిమిషాల కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులో కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ పెండెం శంకర్ యాదవ్, నగరాల శ్రీనివాస్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు బుల్లితెర సిని నటుడు నాసిరుద్దీన్, తిరుపతి రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది గురు లు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రతతో పాటు ఎప్పటికప్పుడు దోమాల నివారణ కు పిచికారి చేసుకోవాలని వారు కోరారు. మున్సిపల్ చైర్మెన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో ప్రతి వార్డులో దోమల నివారణ కోసం పాగింగ్ యంత్రాలను ఉపయోగించడం జరుగుతుందని వారు తెలిపారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావుల



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, ఆగష్టు 07 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని వివిధ శుభకార్యాల్లో తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. న్యాయవాది మోహన్ గౌడ్ కుమారుడు వంశీ గౌడ్, రాణిల వివాహం ఇందు గార్డెన్ లో జరిగింది ఈ కార్యక్రమంలో రావుల పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్కాలర్స్ కాలేజ్ యజమాని సత్యనారాయణ రెడ్డి కుమారుడు సతీష్ నందన్ రెడ్డి హిమసాగరిక రెడ్డిల రిసెప్షన్‌లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బాలకృష్ణ శెట్టి కుమారుడు వెంకటేష్ రాధికల నిశ్చితార్థానికి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.అచ్యుత రాయారావు, వనపర్తి తెలుగు దేశం పార్టీ కార్యదర్శి నందిమల్ల రమేష్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ సంయుక్త కార్యదర్శి మహ్మద్, దస్తగిరి, వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఫజల్, వనపర్తి పట్టణ మైనార్టీ నాయకులు ఎండి వహీద్, ఎండి ఖాదర్, హోటల్ బలరాం, డి.బాలరాజు, చందాపూర్ బాలస్వామి యాదవ్, బుద్దారం సాంబయ్య, తదితరులు ఉన్నారు.

## ఉదయం విద్యాలయం.. సాయంత్రం నిషాలయం



ఖాళీ మద్యం సీసాలతో దర్శనమిస్తున్న ప్రభుత్వ పాఠశాల

**శ్రీరంగాపురం, ఆగష్టు 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జానంపేట గ్రామంలో మందుబాబుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఏకంగా ప్రభుత్వ పాఠశాలను అడ్డాగా మార్చుకున్నారు. చీకటి పడితే చాలు మందుబాబులు పాఠశాల గదుల్లో, కంపౌండ్‌లో కూర్చొని దర్జాగా మద్యం తాగుతున్నారు. తాగిన తరువాత ఖాళీ సీసాలు అక్కడే వదిలి, ధ్వంసం చేసి వెళ్తున్నారు. ఉదయం వరకు పాఠశాల ప్రాంగణం అంతా ఖాళీ సీసాలతో నిండిపోతుంది. దేవాలయం లాంటి పాఠశాలలో ప్రతి రోజు రాత్రి వేళల్లో మందు బాబులు మద్యం సేవించి, బాటిల్స్ పగలగొట్టి పాఠశాలను తాగుబోతుల అడ్డాగా మార్చారు. కొందరి మందు బాబుల నిర్వాకంతో సరస్వతి నిలయం కాస్తా నిషానిలయంగా మారింది. కొన్ని సందర్భాల్లో కిటికీలను, తలుపులను ధ్వంసం చేస్తున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో మందు బాబులదే ఇష్టారాజ్యంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. తల్లిదండ్రులు పరువు ప్రతిష్టలకు కూడా భంగం కలిగిస్తున్నారని ఇకనైనా అధికారులు, పోలీసులు స్పందించి మందుబాబుల ఆగడాలకు కళ్లెం వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన మాజీ ఉపసర్పంచ్



శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న మాజీ ఉపసర్పంచ్

**కొత్తకోట, ఆగష్టు 07 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ సమీపంలో గల శ్రీకృష్ణ నూతన దేవాలయ నిర్మాణం కోసం రూ.51,116వేలు కొత్తకోట మాజీ ఉపసర్పంచ్ జేఎన్ బోయజ్ శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులకు విరాళాలు అందజేశారు. ప్రపంచలోక పరమాత్ముడు అయిన శ్రీకృష్ణ భగవంతుని ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఇప్పటికే ఎంతో మంది భక్తులు విరాళాలు అందించి నేడు శ్రీకృష్ణ ఆలయ నిర్మాణం పూర్తి దశకు చేరుకున్న శుభ సందర్భంగా శ్రీకృష్ణ భగవంతుడు ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలను కలిగించి సమస్త ప్రతి ఒక్కరిని కాపాడాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న తిమ్మన్న యాదవ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ముంత సత్యం యాదవ్, మాజీ వార్డు సభ్యుడు బాలకొండయ్య యాదవ్, బీచుపల్లి, రాములు యాదవ్, మోహన్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**దేవరకద్ర,ఆగష్టు 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కపిలి ఆంజనేయులు గతవారం రోజుల కింద అనారోగ్యంతో మరణించడంతో ఎస్ఎస్‌సి 2002-2003 వారి తోటి పూర్వ విద్యార్థులు, స్నేహితులు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆదివారం వారి కుటుంబ సభ్యులకు 54 వేల 700లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని తోటిమిత్రులు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, మిత్రబృందం పాల్గొన్నారు.

# రెండవ విడతలో ఎర్రవల్లి కొత్త మండల ఏర్పాటుకు సీఎం కెసిఆర్ హామీ

### - ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రిని కలిసిన అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం



ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఎమ్మెల్యే అబ్రహాం కలిసి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**ఇటిక్యాల, ఆగస్టు 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజల చెంతకు పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా మండలాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఎర్రవల్లి చౌరస్తా కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు కొంత ఆలస్యం అయినందున రెండవ విడతలో ఎర్రవల్లి చౌరస్తా గ్రామపంచాయతీ కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ హామీ ఇచ్చినట్లు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం వివరించారు. ప్రగతి భవన్‌లో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం సీఎం కెసిఆర్‌ను కలిసి అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి, మండల ఇటిక్యాల మండల పరిదిలోని ఆర్ గార్లపాడు ఆర్అండ్‌బి హై లెవల్ బ్రిడ్జి, అలాగే ఐజ నుండి గద్వాల వెళ్లే దారిలో ఆర్అండ్‌బి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టి త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సీఎంను కోరగా వెంటనే స్పందించారని ఎమ్మెల్యే అబ్రహాం తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతూ 14 గ్రామాలకు అందుబాటులో ఉన్న ఎ ర్రవల్లి చౌరస్తాను కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు 14 గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు తీర్మాణాలు చేశారని ప్రభుత్వం నుండి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు ఆలస్యమయ్యాయని అందుకే మొదటి విడతలో 14 మండలాల వెంబడి ఎర్రవల్లిని ప్రకటించలేదని వివరించారు. మండల ఏర్పాటు కోసం 14 గ్రామాలు వాటి ఆమ్లేట్ గ్రామాలు ప్రజాప్రతినిధుల ప్రజలు స్వచ్ఛందంగా పది రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారని వారి ఆకాంక్షను సీఎం, సిఎస్ దృష్టికి తీసుకుపోయినట్లు పెరవలి మండలం అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్నాయని ముఖ్యమంత్రికి వివరించినట్లు ఎమ్మెల్యే అబ్రహాం తెలిపారు. తాను ఏదైనా చెప్పాను అంటే తప్పకుండా అది జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అపోహలకు తావు ఇవ్వవద్దని ఖచ్చితంగా రెండో విడతలో ఎర్రవల్లి చౌరస్తా కొత్త మండలంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఎవరు అధైర్యపడవద్దని సూచించారు.

### 70 మంది బిసిలను అసెంబ్లీకి పంపడమే లక్ష్యంగా..

## బహుజన రాజ్యాధికార సంకల్ప సభ





వనపర్తిలో జరిగే సభకు బయలుదేరుతున్న బిసి నాయకులు

**మక్తల్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** బహుజన సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో మక్తల్ మండలం, ఉట్కూర్ మమడలం, మాగనూరు మండలం, కృష్ణ మండలానికి సంబంధించిన జిల్లా కమిటి, అసెంబ్లీ, మండల బూత్ కమిటి నాయకులతో వనపర్తిలో జరిగే బహుజన రాజ్యాదికార సంకల్ప సభ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది. ఈ సందర్బంగా బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు పోరాడి అమరుల త్యాగ ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణ ప్రజలను హామీల పేరుతో పథకాల పేరుతో నిరాశ చూపుతున్నాడని తెలంగాణలో బాగుపడ్డదని, బహుజన బతుకులు అంధకారంగా మారాయని ఈ దోపిడి పాలనను ఈ దొంగ పాలనను చరమగీతం పాడాలని మెజార్టీ ప్రజలైన బిసిలను 70 మందిని అసెంబ్లీకి పంపడమే లక్ష్యంగా వనపర్తిలో తలపెట్టిన బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ఈ సభకు బిసి,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి అర్జున్‌రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరెందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బందారి చంద్రశేఖర్, మక్తల్ అసెంబ్లీ ఇంఛార్జి పాలెం వెంకటయ్య, మాగనూరు మండల కన్వీనర్ సగరం రమేష్, ఉట్కూర్ మండల కన్వీనర్ జగదీష్, ఉప్పరపల్లి గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, గుండం వెంకటేష్, మీడియా ఇంఛార్జి వెంకటేష్, పెద్దింటి రమేష్, స్వేరో ఇంటర్నేషనల్ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవ వేడుకలు



రాజనగరం రాజేష్ మాదిగకు కేక్ తినిపిస్తున్న ఎంఆర్‌పిఎస్, ఎంఈఎఫ్, బీజెహెచ్‌పిఎస్ నాయకులు

**వనపర్తి టౌన్, ఆగష్టు 07 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంఆర్‌పిఎస్, ఎంఈఎఫ్, బిజెహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆరోగ్య శ్రీ సాధన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల కృష్ణ, గంధం నాగరాజు మాదిగ, సిరిగిరి మన్నెం, బుడగ జంగాల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2004 లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో గుండె జబ్బుల చిన్నారులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయాలనే డిమాండ్‌తో తలపెట్టిన ఉద్యమంతో దిగివచ్చిన ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఉచితంగా ఆపరేషన్ల తో పాటు పేదలందరికి ఉచితంగా కార్పోరేట్ వైద్యాన్ని అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారన ఇగుర్తు చేశారు. ఈ పథకానికి స్ఫూర్తి దాత ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగనే అని స్వయాన ఆనాటి ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని, నేటితో ఎమ్మార్పీఎస్ పోరాటం ద్వారా సమాజంలో అన్ని వర్గాల పేదలకు కార్పోరేట్ వైద్యం అందిన ఆరోగ్యశ్రీ పథకానికి 18 సంవత్సరాలు అయిన సందర్భంగా ఘనంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. అదే విధంగా ప్రజావాగ్గేయకారుడు రాజారం ప్రకాష్ తన ఆట,పాటలతో ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా నడిపారు. పీడిత వర్గాలకు సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలందరి కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తోందని, భవిష్యత్ లో కూడా సబ్బండ వర్గాల కోసం సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు సాగుతామని అన్నారు. కార్యక్రమంలో సిరివటి శ్రీను, బుడగ జంగాల సంఘం అధ్యక్షుడు రామస్వామి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు తగవుల వెంటకస్వామి, మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యులు కొమ్ము చెన్నయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మిలిటెంట్ ఉద్యమ కారుడు రాంబాబు, అశోక్ , ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకులు కొమ్ము రాములు మాదిగ, అణగారిన జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మీసాల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, కమిషనర్ విక్రమ సింహారెడ్డి



ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పిస్తూన్న మున్సిపల్ చైర్మెన్

**వనపర్తి టౌన్, ఆగష్టు 07 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు కార్యక్రమంలో భాగంగా తెరాస జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ కంచ రవి ఆధ్వర్యంలో నిల్వ ఉన్న నీటిని పాలదోలడం, దోమలు, ఇతర క్రిమి కీటకాల బెడద లేకుండా ఇంటిని, ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అవగాహన కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లు అతికిస్తూ, దోమల మందు పిచికారి చేస్తూ రోడ్ల పై ఉన్న చెత్తాచెదారంను మున్సిపల్ సిబ్బందితో చేపిస్తూ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది బాలరాజు, యువరాజ్, ఆర్‌పి మణెమ్మ, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్త తదితరులు ఉన్నారు.

## ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల, ఆగష్టు 07 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని గాంధిచౌక్ సమీపంలో శ్రీశివ బాలాజీ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు, ఛైర్మన్‌కు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ఆసుపత్రిను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఛైర్మన్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే, ఛైర్మన్‌లను డాక్టర్లు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రజలకు 24 గంటలు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ విధంగా గద్వాల పట్టణం అన్ని రంగాలలో విద్య, వైద్య, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు ఇలా అన్ని రంగాలలో దినదినాభివృద్ధి చెందాలని అప్పుడే గద్వాల పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపిపి విజయ్, జడ్పీటిసి రాజశేఖర్, కౌన్సిలర్ శ్రీమన్నారాయణ, ఆలయ కమిటి డైరెక్టర్ కమ్మరి రాము, తెరాస పార్టీ నాయకులు జంబురామన్‌గౌడ్, రంజిత్, కృష్ణ వీరేష్, గాంధి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హోటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

*బర్కత్ హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే..*

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో బర్కత్ హోటల్‌ను ఎమె ్మల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. హోటల్ యజమాని ఎమ్మెల్యేకు, ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి విజయ్, జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు శ్రీను, కృష్ణ, ఆలయ కమిటి డైరెక్టర్ అభిలాష్, తెరాస పార్టీ నాయకులు జంబురామన్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

### -ఇంటింటా స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని చాటాలి



వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి

**వెల్దండ, ఆగస్టు 07, ప్రభాతవార్త:** జాతీయ సమైక్యతను పెంపొందించే విధంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నేటి నుంచి ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహించే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మువ్వెన్నెల జెండాలు అందుతాయని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని వెలికి చాటాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార్



సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారు వేడుకలు నిర్వహించుకుంటున్న దృశ్యం

**వెల్దండ, ఆగస్టు 07, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్యదైవమైన సంతుసేవాలాల్ మహారాజ్ భోగ్ బండారు వేడుకలను వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో తాండ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేధ్యాలను సమర్పించారు.భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినాయక్, పూజారి బాల్య, హర్య, వార్డు సభ్యులు నరేష్, గోపి, సురేందర్‌రెడ్డి, నాయకులు గోపాల్, శంకర్, నర్సింహ్మా, రవి, పూల్‌సింగ్, హన్మంత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పిహెచ్‌డి పట్టా పొందిన సుష్మ,మనోహర్



గవర్నర్ చేతుల మీదుగా పిహెచ్‌డి పట్టా ఆందుకుంటున్న సుష్మ, మనోహర్

**బిజినేపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త:** మండలంలోని మంగనూర్ గ్రామానికి చెందిన ఆప్పల మనోహర్ పబ్లిక్ పాలసి ఆండ్ రూరల్ డెవలప్‌మెంట్ స్టడి ఆఫ్ వెలుగు ఐకేపి ప్రోగ్రామ్ ఇన్ మహబుబ్‌నగర్ జిల్లా ఆంశంలో ప్రొఫెసర్ నాయుడు ఆశోకు పర్యవేక్షణలో డాక్టరేట్ పహెచ్‌డి పొందగా పాలెంలోని ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఆర్థశాస్ర ఉపన్యాసకురాలు కె,సుష్మ ఇంపాక్ట్ ఆఫ్ మైక్రోఫైనాన్స్ ఆన్ లివింగ్ కండిషన్స్ ఆఫ్ వుమెన్ ఎ కేస్ స్టడి ఆప్ మహబుబ్‌నగర్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ ఆనే ఆంశంపై ఆర్థశాస్ర విభాగం ఆచార్యులు డాక్టర్ యం, రాములు పర్యవేక్షణలో డాక్టరేట్ పిహెచ్‌డి పొందినట్లు ఆదివారం తెలిపారు, ఉస్మానియా విశ్వ విద్యాలయం 82వ, వార్షికోత్సవంలో బాగంగా ఈ నెల 5న విశ్వ విద్యాలయం చాన్స్‌లర్,రాష్ట్ర గవర్నర్ తమిలిసై, సుప్రీమ్‌కోర్ట్ ప్రధాన నాయమూర్తి ఎన్వీరమణల చేతుల మీదుగా పిహెచ్‌డి పట్టాలను ఆందుకున్నట్ల పేర్కొన్నారు, పిహెచ్‌డి పోందిన వీరిని పలువురు ఆబినందించారు,

## వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అందించాలి



కరెంట్ బిల్లులను కట్టకుండా తిరస్కరిస్తున్న రైతులు

**శ్రీరంగాపురం, ఆగష్టు 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జానంపేట గ్రామంలో రైతులకు3-ఫేస్ కరెంట్ నిరంతరం అందించాలని కరెంట్ బిల్లులను కట్టకుండా తిరస్కరించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 3-ఫేస్ కరెంట్ 24గంటలు అందించాలని రైతులు అంటున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ తామంత వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి 24 గంటలు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పుకుంటున్నారు తప్ప ఎక్కడ కూడా విద్యుత్ సరఫరా అమలుకు నోచుకోవడం లేదన్నారు. కేవలం 6గంటలు మాత్రమే రైతాంగానికి విద్యుత్ అందిస్తున్నారని, నిరంతరం విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు .

## పాముకాటుకు గురై రెండు ఎద్దులు మృతి



పాము కాటుతో మృతి చెందిన ఎద్దులు

**ఉట్కూర్,ఆగస్టు 7 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండల కేంద్రంలోని బిజ్వార్ గ్రామంలో రైతు బోయ హనుమంతు పొలంలో రెండు ఎద్దులు పాముకాటుకు గురై మృతి చెందాయి. వివరాల్లోకి వెళితే బోయ హనుమంతు శనివారం తన రెండు ఎద్దులతో పొలం లో గుంటుకను తొలిపని చేసుకున్నారు. సాయంత్రం 6 గం.లకు అతని పొలం దగ్గరే ఎద్దులను షెడ్డులో కట్టివేసి నీరు,మేత వేసి యధావిధిగా ఇంటికి వచ్చారు. మరుసటి రోజు ఉదయం పొలం దగ్గరకు వెళ్లి చూడగా విగత జీవులుగా పడి ఉన్నాయి. రైతు బోయ హనుమంతు తన రెండు ఎద్దులు పాముకాటు వల్లే చనిపోయి ఉంటాయని తెలుస్తుందని చెప్పారు. ఈ విషయాన్ని వెటర్నరీ వైద్యులకు డా. మహదేవప్పకు సమాచారం అందించారు. ఈ రెండు ఎద్దుల విలువ రూ. 1,50,000ల విలువ ఉంటుందని ఆయన తెలిపారు. ఎద్దులు మరణించడంతో రైతు బాధ వర్ణణాతీతంగా ఉంది. జరిగిన నష్టాన్ని పేద రైతుకు ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

## వర్షాకాలం విషసర్పాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**- ఇంటి పరిసరాల ప్రాంతంలో పాములు కనబడితే సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులకు సమాచారం అందించండి**

**- సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు చీర్ల కృష్ణ సాగర్**

**వనపర్తి టౌన్,ఆగస్టు 07 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ వార్డులలో తెలుగు వాడ, శారదానగర్, రాయిగడ్డ, పాన్‌గల్ రోడ్, లక్ష్మిన రసింహ కాలనీ, పెద్దగూడెం తాండా, భగీరథ స్విమ్మింగ్ పూల్ నాగవరం, భగత్ సింగ్ నగర్ మరికొన్ని ప్రాంతాలలో ఇళ్లలోకి వచ్చిన విషపూరితమైన పాములను పట్టుకొని తిరుమా లయ గుట్ట అడవి ప్రాంతంలో వదిలి పెట్టినట్లు సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ సాగర్ తెలిపారు. మార్నింగ్ వాల్కర్స్‌కి పాముల ప్రాముఖ్యతపర్యావరణ పరిరక్షణ. అడవుల పెరుగుదల, హరితమారం పైన అవగాహన కల్పించినట్లు కృష్ణ సాగర్ పేర్కొన్నారు. కృష్ణ సాగర్ పట్టుకున్న పాములు 16 పాములని వాటిలో కట్ల పాము, నాగుపాము, జెరిపోతు, చెదుగు నీరుకట్ట, ట్రికెట్, బ్రాండ్ రైజర్ పాములు ఉన్నట్లుఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్ చేతుల మీదుగా అడవి ప్రాంతంతలోకి పాములను వదిలి పెట్టడం జరిగిందని తెలిపారు.



పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పిస్తున్న కృష్ణ సాగర్

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో బాధితుడికి ఆర్థిక సాహాయం

**పాన్‌గల్, ఆగష్టు 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రేమొద్దుల గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ గురై తీవ్రంగా గాయపడిన గ్రామానికి చెందిన అశోక్ కుమార్ కు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా అతని స్నేహితులు బాస టగా నిలిచారు. మెరుగైన వైద్యం చేయించుకునేందుకు గాను స్నేహితులంతా కలిసి పోగు చేసిన రూ.14వేలను అందజేశారు. స్నేహితుల రోజు సందర్భాన్ని పురస్కరించుకొని అశోక్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ అశోక్ కుమార్ పూర్తిగా కొలుకునే విధంగా ప్రజాప్రతినిధుల సహకారంతో మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డా.తిరుపతయ్య ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు అశోక్, సభ్యులు రాజశేఖర్, గిరిబాబు కుమార్, రామకృష్ణ, విశనాథ్ తదితరులు పాల్గొన్నారు.



అశోక్ కుమార్‌కు నగదును అందజేస్తున్న యూత్ సభ్యులు

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎస్సై ప్రాథమిక పరీక్ష

**- జిల్లా ఎస్పీ జె. రంజన్ రతన్‌కుమార్**

**- 93.8 శాతం హాజరు శాతం నమోదు**

**- జిల్లాలోని పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ**

**గద్వాల,ఆగస్టు 07 ప్రభాతవార్త :** జిల్లాలో ఆదివారం నాడు నిర్వహించిన ఎస్సై ప్రాథమిక పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ జె. రంజన్ రతన్‌కుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 10 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు నిర్వహించారని, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రాథమిక పరీక్ష పోలీస్ నోడల్ అధికారిగా జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీరామోహన్, ప్రశ్నా పత్రాల, ఓఎంఆర్ పత్రాల పంపిణీ, బయోమెట్రిక్ హాజరు తదితర అంశాలను పర్యవేక్షించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్, ఫర్నీచర్, గాలి, వెలుతురు, నీటి వసతి కోసం మంచి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4054 మంది గాలి, వెలుతురు,నీటి వసతి కోసం మంచి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4054 మంది అభ్యర్థులకు గాను 3805 మంది హాజరయ్యారు. 249 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. 93.8 శాతం మంది అభ్యర్థులు హాజరు కాగా అందరు అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరును పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో 270 మంది పరీక్ష నిర్వాహకులు, 70 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల్లో పాల్గొన్నారని అన్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ, నవోదయ డిగ్రీ కళాశాల, ఎంఎఎల్‌డి కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలికల హైస్కూల్, ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌ను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఎస్పీ వెంట జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, సాయుధ దళ డిఎస్పీ ఇమ్మానియేల్, గద్వాల సిఐ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



పరీక్ష రాసే అభ్యర్థులను తనిఖీ చేస్తున్న దృశ్యం

## దేవరకద్రలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**దేవరకద్ర రూరల్, ఆగస్టు 07 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని స్నేహితులు ఘనంగా జరుపుకొన్నారు. ఆయా గ్రామాలలో స్నేహితులు కేక్‌లు కట్‌చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.స్నేహితుల దినోత్సవాన్ని ఓ సంబరంలా జరుపుకొ న్నారు. ఆయా గ్రామాలకు చెందిన స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మురుగు కాలువల శుభ్రం..

**పెబ్బేరు, ఆగస్టు 07 ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో మురుగు కాలువల శుభ్రం చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశంతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సలహాలతో వాతావరణ మార్పుల వల్ల కలిగే సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ ప్రతి ఆదివారం 10గంటలకు 10 నిమిషాల పరిశుభ్రత కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో 1వ, 7వ వార్డులలో పర్యటించి నిలువ నీటిని తీసి వేత, మురికి కాలువల శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు . అలాగే నిలువ నీటిలో దోమల లార్వాలు అభివృద్ధి చెందకుండా నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు పరిసరాలను ఎలా శుభ్రం చేసుకోవాలి అనే అంశంపై కాలనీ ప్రజలలో అవగాహన కల్పించారు . కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాన్ కృపాకర్, 7వ వార్డు కౌన్సిలర్ ఎల్లస్వామి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, మెప్మా సిబ్బంది శివ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## వ్యభిచార ముఠా అరెస్టు - ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి

**గద్వాల,ఆగస్టు 07 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ముఠాను గద్వాల టౌన్ పోలీసులు పట్టుకున్నారు. గద్వాల టౌన్ ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గద్వాల పట్టణం బీరెల్లి రోడ్డులో ఓ గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం గద్వాల టౌన్ ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకులు ఒంగోలుకు చెందిన రమాదేవి, విజయవాడకు చెందిన సాంబశివరావుతో పాటు విటులు చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన ఎండి ఫరూఖ్, ఎండి సొహెల్‌లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.

# చేనేతపై కేంద్రం జీఎస్టీ పిడుగు

**-నేత కార్మికులను తెలంగాణ ఆదుకుంటే కేంద్రం ఆగం చేస్తోంది**

**-లక్షల బతుకమ్మ చీరలతో సీఎం కెసిఆర్ నేత కార్మికులకు అండగా ఉన్నారు**

**-చేనేతను బతికించేందుకు ప్రతి ఒక్కరు చేనేత దుస్తులు ధరించాలి**

**-జాతీయ చేనేత దినత్సోవ ఉత్సవాల సందర్బంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 07 ప్రభాతవార్త :** చేనేత కార్మికులు, వారి కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంటే కేంద్రంలోని బిజెపి సర్కారు మాత్రం దుర్మార్గంగా వ్యవహరిస్తూ చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ విధించడం అన్యాయమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సమైక్య రాష్ట్రంలోనూ చేనేత కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి సారించి చేనేతను బతికించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత దినోత్సవ ఉత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేత వంటి చేతి వృత్తులు నాగరికతను నేర్పిన పవిత్రమైన వృత్తులని ఆయన తెలిపారు. నేత కార్మికులు లక్షల ఏళ్లుగా దుస్తులు నేస్తుండడం వల్లే మనం ధరించేందుకు దుస్తులు ఉన్నాయన్నారు. యంత్రాల ద్వారా దుస్తులు నేయడం ప్రారంభమవ్వడంతో నేతన్న ఉపాధికి గండి పడిందన్నారు. సమైక్య పాలకులు చేనేతను ఆగం చేస్తే తెలంగాణ వచ్చాక లక్షలాది బతుకమ్మ చీరలు నేసేందుకు కార్మికులకు సీఎం కెసిఆర్ అవకాశం కల్పించారని మంత్రి తెలిపారు. రైతు భీమా మాదిరిగానే చేనేత కార్మికులకు సైతం ఏ విధంగా మృతి చెందినా రూ. 5 లక్షల ప్రమాద భీమా ఇస్తున్నామన్నారు. తెలంగాణ వచ్చాక చేనేతకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. అగ్గిపెట్టెలో చీర నేసిన ఘనత మన చేనేత కళాకారులదని, అలాంటి వృత్తిని బతికించేందుకు జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరతామన్నారు. చేనేత కార్మికులకు అండగా ఉండేందుకు ఇకపై ప్రతి ఒక్కరు వారానికి ఒక సారైన చేనేత దుస్తులు ధరించే ఉద్యోగులకు ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావును మంత్రి ఆదేశించారు. గద్వాల,నారాయణపేట, కొత్తకోట, కోటకొండ చేనేత చీరలు, గొంగల్లు ఇతర చేనేత ఉత్పత్తులు అన్ని ఒకేచోట లభించేలా జిల్లా కేంద్రంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నారాయణపేటలో చేనేతకు ప్రత్యేకంగా స్థలం కేటాయించినట్లు గుర్తు చేశారు. మంత్రి చేనేత ప్రతిజ్ఞ చేయించారు. ఇదే కార్యక్రమంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర చేనేత సహకార జాతీయ సంఘానికి రూ. 12,38,960 విలువైన పావలా వడ్డీ చెక్కును మంత్రి పంపిణీ చేశారు. చేనేత కార్మికులను మంత్రి సన్మానించారు. చేనేత దుస్తులతో దేశ నాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థులతో మంత్రి ఫోటోలు దిగడంతో విద్యార్థుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, ఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, మార్కెట్ కమిటి చైర్మన్ రెహమాన్, అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, డీఎస్పీ మహేష్, చేనేత, జౌళిశాఖ ఏడి బాబు, డీఈఓ రవిందర్, ఆర్డీఓ అనిల్‌కుమార్, వెటర్నరీ జెడి మధుసూదన్‌గౌడ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.





చేనేత ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి, చేనేత వస్త్రాలు ధరించి దేశ నాయకుల వేషధారణలో ఉన్న చిన్నారులతో మంత్రి

## చేనేత దుస్తులు ధరించి చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలి

**- జడ్పీ చైర్‌పర్సన్**

**గద్వాల, ఆగస్టు 07 ప్రభాతవార్త :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణవేణి చౌరస్తాలో చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి చేనేత కార్మికులతో కలిసి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య పాత బస్టాండ్ మీదుగా బాలభవన వరకు ర్యాలీలో పాల్గొన్నారు. ఆదివారం గద్వాల పట్టణంలోని బాలభవన్‌లో జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా జౌళిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేనేత దుస్తులు ధరించి చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా చేనేత చీరల కళా నైపుణ్యం భారతదేశం మొత్తంలో అభివృద్ధి చెందిందని చేనేత చీరలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. చేనేత వారసత్వ సంపదను కాపాడుకోవాలని, చేనేత కార్మికులకు వచ్చే అన్ని సంక్షేమ పథకాలను, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేనేత వస్త్రాల వల్ల ఆరోగ్యం వస్తుందని, చర్మ వ్యాధులు రావని, అంతేకాక శరీరాన్ని చల్లగా ఉంచుతాయని అందువల్ల ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి చేనేత రంగాన్ని, కార్మికులను కాపాడాలని, చేనేతలకు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. చేనేత పరిశ్రమపై ఆధారపడిన వారికోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించిందని, ఇంకాముందు చేనేత కార్మికులను ఆదుకోవడానికి అన్ని రకాల సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మీ అందరి కృషి వల్లే చేనేత చీరలకు మంచి పేరు వచ్చిందని, జిల్లాలో నేతన్నలకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందించి ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని కోరుతూ కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా చేనేత నిలిచిందని అన్నారు. చేనేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా ఉంటుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్నకు చేయూత పథకం తీసుకువచ్చిందని 59 సంవత్సరాలు వచ్చి నేతన్న అకాల మరణం చెందితే, పది రోజులలో 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని మంత్రి వర్యులు కెటిఆర్ అమలు చేస్తున్నారని తలిపారు. ప్రపంచంలోనే చేనేత చీరలకు ఒక ప్రత్యేక ఉందని అన్నారు. తదనంతరం చేనేత వృత్తిలో నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులకు ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటో, శాలువాలతో సన్మానించారు. రాజోలి చేనేత సహకార సంఘానికి రూ. 11.43 లక్షలు, నేతన్నకు చేయూత స్కీం కింద 1,13,06,200 లక్షల పావలా వడ్డీ దమ్మి చెక్కును అందజేశారు. కార్మికులు నేసిన చేనేత వస్త్రాల స్టాల్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రామేశ్వరమ్మ, జిల్లా చేనేత జౌళిశాఖ ఎడి గోవిందయ్య, డిపిఆర్ఓ చెన్నమ్మ, జడ్పీటిసి రాజశేఖర్, ఎంపిపి విజయకుమార్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, వెంకట్రాములు, రాధా, చేనేత అభివృద్ధి అధికారులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



చేనేత ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

## ఘనంగా జాతీయం చేనేత దినోత్సవం

**- చేనేత కార్మికుల జీవన స్థితి గతుల అభివృద్ధి పరుచుకొనుటకు చేనేత మగ్గానికి దేశ వ్యాప్త ఆదరణ కల్పించుటకు చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం**

**- జడ్పీ చైర్మెన్ లోక్ నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



సబ్సిడీ చెక్కులను అందిస్తున్న దృశ్యం

**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 07 ప్రభాతవార్త:** ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు చేనేత ర్యాలీని జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. 1905వ సంవత్సరంలో బెంగాల్ విభజన విదేశీ వస్తువైష్కరణ స్వదేశీ వస్తు వినియోగం అనే నినాదంను పురస్కరించుకొని స్వతంత్ర భారతదేశంలో చేనేత కార్మికుల జీవన స్థితి గతుల అభివృద్ధి పరుచుకొనుటకు చేనేత మగ్గానికి దేశ వ్యాప్తి ఆదరణ కలిగించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. సమావేశ మందిరంలో ఏర్పాటు చేసి జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ జీవన ప్రమాణాలు మెరుగు పరుచుటకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు పరచడం జరుగుతుందని పావలా వడ్డీ కింద సబ్సిడీ పథకం కింద జిల్లాలోని ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు నిధులు విడుదల చేయనైనదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత పొదుపు పథకం-2021 సంవత్సరానికి నేతన్నకు చేయూత కింద కార్మికులను నమోదు చేసపుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ కింద పొదుపు ఖాతాలలో జమ చేయడం జరిగిందని చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే భీమ పాలసీ కూడా ఉచితంగా అర్హులైన చేనేత కార్మికుల పేరుమీద ప్రభుత్వం పాలసీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చేనేత వస్త్రాల కళా నైపుణ్యానికి సాంస్కృతిక వారసత్వ సంపదకు ప్రోత్సాహిస్తామని వారి అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటామని తెలిపారు. అనంతరం చేనేత కార్మికులకు సన్మానం సబ్సిడీ చెక్కుల బహుకరణ చేశారు. కార్యక్రమంలో చేనేత జోగుల శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, జిల్లా చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, పాల్గొన్నారు.



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మెన్

## జిల్లా రెడ్ క్రాస్ పర్యావరణ పరిరక్షణ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

**- ఖాజాకుత్బుద్దీన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ**

**వనపర్తి టౌన్, ఆగష్టు 07 ప్రభాతవార్త:** ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి నందు రెడ్ క్రాస్ కార్యాలయంలో నూతనంగా నియమింపబడిన పర్యావరణ పరిరక్షణ కమిటీ సభ్యులచే చైర్మెన్ ద్వారా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ నూతన సభ్యులకు రెడ్ క్రాస్ యొక్క వ్యవస్థాపకులు జీన్ హెన్రీ దురాండ్ రెడ్ క్రాస్ స్థాపించడానికి ప్రేరణ పొందిన పరిస్థితుల గురించి కొందరు వ్యక్తులతో ప్రారంభమై ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ ఔన్నత్యాన్ని తెలియజేశారు. అదే విధంగా సేవా భావంతో పర్యావరణాన్ని కాపాడుటకు ఉత్సాహవంతులైన వారిని సభ్యులుగా చేర్పించినందుకు జిల్లా కార్యదర్శి చీర్ల కృష్ణ సాగర్ ను అభినందించారు. అనంతరం రెడ్ క్రాస్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు తలపెట్టు కార్యక్రమాలలో తమ వంతు సహకారం అందిస్తామని రెడ్ క్రాస్ సూత్రాలను అనుసరించి తమ సేవలు అందిస్తామని సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో కృష్ణ సాగర్, జిల్లా కోఆర్డినేటర్ ఆర్.రాజేంద్రకుమార్, పర్యావరణ పరిరక్షణ నూతన కమిటీ సభ్యులు బొలమోని నగేష్, చీర్ల ఓం ప్రకాష్, ఉమ్మళ్ల ఆంజనేయులు, సూగూరు ప్రకాష్, కరుణాకర్ గౌడ్, బొలమోని విష్ణు, కె.కృష్ణ, ఏర్పుల ఆంజనేయులు, ఆర్.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




పర్యావరణ పరిరక్షణ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న రెడ్ క్రాస్ చైర్మెన్

## ద్వితీయ బహుమతి అందుకున్న పాన్‌గల్ పాఠశాల విద్యార్థి



జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి చేతుల మీదుగా మెమొంటో అందుకుంటున్న విద్యార్థి వినయ్

**పాన్‌గల్, ఆగష్టు 07 ప్రభాతవార్త:** చేనేత, జోలి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు ప్రతిభ పోటీలలో పాన్‌గల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి వినయ్ జిల్లా స్థాయిలో నిర్వహించిన తర్వాత పోటీలలో పాల్గొని ద్వితీయ బహుమతి సాధించాడు. విద్యార్థి వినయ్ జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌ల చేతుల మీదుగా బహుమతి, ప్రశంస పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి వినయ్ విద్య బహుమతి సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిభ పోటీలలో పాల్గొన్నప్పుడుతమలో ఉన్న ప్రతిభరు వెలికతీయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఈ సందర్భంగా విద్యార్థి వినయ్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ రెడ్డి అధ్యాపక బృందం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ దేశానికే ఆదర్శం

**-ఎస్సై సిహెచ్ కుర్మయ్య**

**-మొక్కలు నాటిన మండల ఎస్సై కుర్మయ్య**

**గద్వాల, ఆగస్టు 07 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమిలో చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కెటి దొడ్డి మండల ఎస్సై సిహెచ్ కుర్మయ్య మొక్కలు నాటారు. కెటిదొడ్డి మండలం ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాల ద్వారా తెలంగాణ పచ్చదనం పెరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఒక మొక్కను నాటితే ఎంతో మందికి జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని అందరు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొని మొక్కలు నాటాలని కోరారు. అంతటి గొప్ప కార్యక్రమంలో అవకాశం కల్పించినందుకు తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమికి ఎస్సై కురుమయ్య ధన్యవాదాలు తెలిపారు.



మొక్కలను నాటుతున్న ఎస్సై

## మన్యంకొండలో స్వామివారి శేషవాహనసేవ



**దేవరకద్ర రూరల్, ఆగస్టు 07 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకోని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్మరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో శేషవాహనసేవ సందర్భంగా స్వామి వారు శేషవాహనంపై ఊరేగుతూ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి పాల్గొన్నారు